నేటి దినపత్రిక
# సూర్య
ఆదివారం
28 జనవరి
2024
పేజీలు 8
పల్నాడు
జిల్లా

## ఎన్నికల శంఖారావం
# పూరించిన జగన్



- కురుక్షేత్ర యుద్ధానికి పాండవులు సం'సిద్ధం'
- పద్మవ్యూహంలో అభిమన్యుడు కాదు అర్జునుడు
- సంక్షేమ పథకాలే యుద్ధంలో అస్త్రాలు
- వైసిపి నేతలు కార్యకర్తలు ప్రజలే సైనికులు
- 2024 ఎన్నికలను కురుక్షేత్ర యుద్ధంతో పోలిక
- ఈ యుద్ధానికి నేను సిద్ధం.. మీరు సిద్ధమా
- దుష్ట చతుష్టయంతో రెండు మాసాల యుద్ధం చేయాల్సిందే
- 175కు 175 లక్ష్యంగా యుద్ధం

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

వైసిపి అధినేత, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల శంఖారావం పూరించారు. ఉత్తరాంధ్ర జిల్లాలను వేదికగా చేసుకొని భీమిలి నియోజకవర్గం సంగివలసలో సిద్ధం పేరిట ఏర్పాటు లక్షలాదిమంది ప్రజలు, వైసిపి నేతలు కార్యకర్తలు సమక్షంలో ఎన్నికల శంఖారావం పూరించారు. రానున్న రెండు మాసాల కాలంలో దుష్ట చతుష్యం, కౌరవ సైన్యంతో యుద్ధంకు సిద్ధం కావాలని ప్రజలకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కురుక్షేత్ర సంగ్రామంలో ప్రజా ప్రభుత్వం పై కౌరవపక్షాలు కుట్రలు కుయుక్తులు, మోసపూరిత వాగ్దానాలు, పద్మవ్యూహాలు రచిస్తాయని... అందులో చిక్కుకునేందుకు అక్కడ ఉన్నది అభిమన్యుడు కాదని.. అర్జునుడు అన్న సంగతి తెలుసుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. వైసీపీ ప్రభుత్వ పథకాలే అస్త్రాలుగా మార్చుకుని యుద్ధం చేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 56 నెలల వైసిపి పాలనలో అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధితో ప్రజలకు

మిగతా 3వ పేజీలో

## బావ కళ్ళలో ఆనందం కోసం

- చేస్తున్న అక్రమాలు 'వెలుగు' చూసేనా....!?
- అమాత్యుని పేరిట అక్రమ వసూళ్లు..!!
- డ్వాక్రా గ్రూపుల్లో నిధులు స్వాహా...!?




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్

ఇందిరా క్రాంతి పథంలోని అక్రమాలు ఒక్కొక్కటీగా వెలుగు' లోకి వస్తున్నాయి. పొదుపు డబ్బులకు రక్షణగా ఉండాల్సిన సిబ్బంది చేతి వాటం ప్రదర్శిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. అధికార పార్టీ ముఖ్య నేత తనకు సమీప బంధువేనంటూ అక్కడ పనిచేసే సిబ్బంది ఒకరు(సీసీ) ప్రచారం

మిగతా 3వ పేజీలో



రెవెన్యూ అధికారుల
## చేతివాటం

- నూజెండ్ల మండలంలో డికె పట్టా భూముల్లో అక్రమాలు
- హక్కుదారులకు తెలియకుండా ఆన్‌లైన్‌లో పేర్లు మార్పులు
- మండిపడుతున్న బాధితులు

3 లో

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక
సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం చేపట్టిన "నేటి దినపత్రిక సూర్య" అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు జిల్లాలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులు కావలెను. ఆసక్తిగల వారు ఈ నెల 31వ తేదీలోగా సంప్రదించగలరు.

1. చిలకలూరిపేట, 2. చిలకలూరిపేట రూరల్, 3. నాదెండ్ల, 4. నరసరావుపేట రూరల్, 5. నరసరావుపేట క్రైం, 6. బెల్లంకొండ, 7. ముప్పాళ్ళ, 8.అచ్చంపేట, 9.క్రోసూరు, 10. అమరావతి, 11.రొంపిచర్ల, 12. నకరికల్లు

బి.నరసింహారావు, బ్యూరో ఇన్‌చార్జి
సెల్ : 98499 96624

## శాస్త్రికి నివాళులర్పించిన సిపిఎం నాయకులు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
డాక్టర్ చతుర్వేదుల సీతారామశాస్త్రి వర్ధంతి సందర్భంగా సత్తెనపల్లి తాలూకా సెంటర్లో ఉన్న శాస్త్రి విగ్రహానికి సిపిఎం పార్టీ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పల్నాడు జిల్లా మాజీ కార్యదర్శి గద్దె చలమయ్య మాట్లాడుతూ... 27 జనవరి 1970 తేదీన శాస్త్రి హత్య కవించబడ్డారని, సత్తెనపల్లి తాలూకాలో వైద్య వృత్తి చేస్తూ జండూ ఫార్మసీ ఏజెన్సీ నడుపుతూ ఇక్కడ అనేకమంది ప్రజలకి ఉచితంగా వైద్యం అందించడమే కాకుండా చాలామంది వైద్యులకి శిక్షణ ఇచ్చారని తెలిపారు. తెలంగాణ రైతాంగ పోరాటానికి ఆయుధాలు సంపాదించేందుకు అచ్చంపేట పోలీస్ స్టేషన్ మీద దాడి చేసిన దాంట్లో ఆయన పాల్గొని ఆయుధాల్ని దాచిపెట్టే పనిని నిర్వహించారని చెప్పారు. సత్తెనపల్లి పట్టణంలో పంచాయతీ ప్రెసిడెంట్ గా పని చేసి ప్రజల మన్నన్ని పొందారని, కమ్యూనిస్టు ఉద్యమంలో ముఖ్యమైన పాత్ర పోషించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు ధరణికోట విమల, పెండ్యాల మహేష్ పట్టణ కమిటీ సభ్యులు కట్టా శివ దుర్గారావు, అనుముల వీరబ్రహ్మం, గద్దె ఉమశ్రీ, పంతంగి ప్రభాకర్, గద్దం సుస్లో, అనంత వెంకట్ నారాయణ, పొట్టి సూర్య ప్రకాశరావు, శాస్త్రి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైష్ణవి అగ్రిటెక్ వారి పుష్ప-2 రైతు క్షేత్రం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
సత్తెనపల్లి మండలం, రెంటపాళ్ళ గ్రామంలో వైష్ణవి అగ్రిటెక్ వారి పుష్ప-2, మిరప పంటను మెగా ఫీల్డ్ నిర్వహించారు. ఈ రైతు క్షేత్రంలో 350 మంది రైతులు పాల్గొన్నారు. మిరప పంటను చూసిన రైతులు దిగుబడిని చూసి సంతోషంతో వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పుష్ప -2 విత్తనం వేసిన రైతు కందుల స్వామి మాట్లాడుతూ..ప్రతి ఒక్క రైతు మేలైన మిరప విత్తనం సాగు చేయటానికి అనుకూలంగా ఉంటుందని.... కంపెనీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..ఈ సందర్భంగా కంపెనీ స్టాఫ్ మాట్లాడుతూ..ప్రతి ఒక్క రైతు పుష్పా -2 విత్తనం వేసి అధిక దిగుబడి సాధించాలన్నారు. ముర్ముందు మా కంపెనీ నుంచి మంచి మేలైన దిగులు బడులు ఇచ్చే విత్తనాలు తయారవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంపెనీ రిజినల్ మేనేజర్ ఎం శివ రెడ్డి , సేల్స్ ఆఫీసర్ పి గోపి , విత్తనాల షాపు శ్రీ సాయి రాఘవేంద్ర సీడ్స్ ఆర్. దుర్గా ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## పరీక్ష సామాగ్రి పంపిణీ



వినుకొండ మేజర్ న్యూస్:పట్టణం లోని ఎన్ ఎస్ పి కాలనీ నందుగల ఎస్సీ బాలికల వసతి గృహంలో జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వారోత్సవాలలో భాగంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జై భీమ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ముట్లూరి. ఎలీషా బాబు అధ్యక్షత వహించగా పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ కే. స్వర్ణలత ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను , రాజ్యాంగం కల్పించిన హక్కులు విధులను , మహిళల ప్రాధాన్యత విద్యార్థులకు వివరించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థి నీలకు పరీక్షల కొరకు పెన్నులు పెన్సిల్స్ ప్యాడ్స్ అందజేశారు. కార్యక్రమమునకు వినుకొండ సీనియర్ న్యాయవాదులు గంధం. హరి ప్రసాద్ ,నేలపట్ల. అశోక్ బాబు, నీలం. శేఖర్ బాబు, ఎం డి జె. కుమార్, ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బూదాల. సౌభాగ్య రాజు తదితరులు పాల్గొని గణతంత్ర దినోత్సవ విశిష్టతలు ప్రాముఖ్యత తెలియజేసినారు . కార్యక్రమంలో వసతి గృహ సంరక్షకురాలు రేణుక , వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా వాగ్దేవి డిగ్రీ కళాశాల వార్షికోత్సవం





నరసరావుపేట మేజర్ న్యూస్
స్థానిక రావిపాడు రోడ్డు లోని వాగ్దేవి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎక్సమినేషన్స్ భవనం ఆంజనేయ రెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్ సప్పె రాజా శంకర్రావు లు పాల్గొన్నారు. కపిలవాయి రాజా శంకర రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మంచి నడవడిక, స్నేహాలు, అలవాట్లు ఏర్పరుచుకోవాలని, మనం ఉండే పరిసరాలను బట్టి, స్నేహితులను బట్టి వారి ప్రవర్తన, భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, ఈ సందర్భంగా స్వామి వివేకానందుని మరియు మహాత్మాగాంధీ వంటి గొప్పవారి జీవిత చరిత్రలు చదవడం ద్వారా యువత ఆలోచనా విధానంలో మార్పు వస్తుందని, మంచి పౌరులుగా ఎదుగుతారని, వారు తీసుకునే నిర్ణయాన్ని బట్టి విద్యార్థుల దశ మారుతుందని, భవిష్యత్తులో లక్ష్యంతో ముందుకు వెళ్లాలనే తన అనుభవాన్ని తెలియజేసారు. భవనం ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ వాగ్దేవి డిగ్రీ కళాశాలలోని విద్యార్థులు ఎంతో క్రమశిక్షణ కలిగి ఉన్నారని, ఇక్కడ యాజమాన్యం విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించడం, అలానే వివిధ మల్టీనేషనల్ కంపెనీలలో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు సాధించడం చాలా గొప్ప విషయమని, డిగ్రీ ప్రథమ సంవత్సరం నుండే విద్యతో పాటుగా క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ శిక్షణ ఇవ్వటం ద్వారా వివిధ కంపెనీలలో ఉద్యోగాలు సాధించడం హర్షించదగ్గ విషయమని అన్నారు . ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అలానే కేవలం పది సంవత్సరాలలోనే జాతీయ స్థాయిలో నాక్ అక్రిడిటేషన్ సాధించడం గర్వించదగ్గ విషయమని కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ రాయల శ్రీనివాస రావు మాట్లాడుతూ తల్లి దండ్రులే విద్యార్థులకు నిజమైన హీరోలని, గురువులే ప్రత్యక్ష దైవం అని, విద్యార్థి దశలో ఏ విద్యార్థి అయితే సమయం వృధా కాకుండా క్రమశిక్షణతో ఎవరైతే ఉంటారో వారు నిజ జీవితంలో ఉన్నత స్థాయిలో నిలుస్తారని, చదువుకునే వయసులో హీరోయిజం ప్రదర్శించిన విద్యార్థులు నిజ జీవితంలో జీరోలా తయారవుతారని కనుక తల్లి దండ్రులు మీ మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని, దేశభక్తితో కుల మతాలకు అతీయంగా జాతీయభావాన్ని పెంపొందించుకోవాలని కోరారు.. తదనంతరం భవనం ఆంజనేయ రెడ్డి , కపిలవాయి రాజా శంకర రావు మరియు కళాశాల యాజమాన్యం విద్యలో యూనివర్సిటీ ప్రకటించిన సెమిస్టర్ల ఫలితాలలో టౌన్ మరియు యూనివర్సిటీ టాప్ మార్కులు సాధించిన విద్యార్థులకు అలానే క్రీడలలో నేషనల్ మరియు స్టేట్ లెవెల్స్ కు ఎంపికైన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వర రావు, సూదా సురేష్ బాబు, మద్దుల కోటేశ్వరరావు, పాశం కృష్ణారావు, ఇస్కెపల్లి క్రిష్ణకిషోర్, అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్య నాయకులను కలిసిన బెంగళూరు టీడీపీ ఫోరం సభ్యులు





సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
బెంగుళూరు వేదికగా తెలుగుదేశం పార్టీ కోసం దశాబ్ద కాలంగా నిత్యం శ్రమిస్తున్న బెంగుళూరు టీడీపీ ఫోరమ్ సభ్యులు ఉమ్మడి గుంటూరు జిల్లా లోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులను కల సి, వారికి జ్ఞాపికను బహుకరించారు. బెంగు ళూ రు టీడీపీ ఫోరమ్ గత పది సంవత్సరాలుగా చేసిన వివిధ కార్యక్రమాలను తెలియజేసే విధంగా బుక్ ను అందించారు. ఫోరమ్ సభ్యులను, ముఖ్య నా యకులు ఆత్మీయంగా ఆహ్వానించి వారితో ముచ్చ టించారు. ఫోరమ్ గురించి నాయకులు స్పంది స్తూ.. "మీ పనితీరు, పార్టీ పట్ల మీకున్న అంకిత భావం ఎందరికో స్ఫూర్తి" అని, ఓటర్ వెరిఫికేషన్ లో మీ కృషి ఎనలేనిదని, మీరు చేసిన పని మేము చూశామని, రాష్ట్రం కానీ రాష్ట్రంలో అయినా మీ కృషి ఎనలేనిదని , మీరు కూడా వీలైనంతలో వచ్చే ఎన్నికల్లో ఎక్కువ నియోజకవర్గాల్లో ప్రచారం చెయ్యాలని, ఆ క్రమంలో మా తరపున ఎప్పుడు సహాయ సహకారాలు ఉంటాయని" తెలిపారు. ఇక బెంగుళూరు టీడీపీ ఫోరమ్ ఇప్పటికే తాము తయారు చేసుకున్న 100 రోజుల ప్రణాళికను నాయకులకు వివరించారు. బెంగుళూరు టీడీపీ ఫోరమ్ కలిసిన ముఖ్య నాయకుల్లో పెదకూరపాడు మాజీ శాసన సభ్యులు కొమ్మలపాటి శ్రీధర్, మాజీ మంత్రి, సత్తెనపల్లి ఇంచార్జి కన్నా లక్ష్మీనారాయణ, గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, మాచర్ల ఇంచార్జి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, డాక్టర్ పవన్ కుమార్ వడ్డెంపూడి ఉన్నారు.

## ఎన్నికల శంఖారావం పూరించిన జగన్

(మొదటి పేజీ తరువాయి)

జనరంజక పాలన అందించమన్నారు. ప్రభుత్వం చేసిన ప్రతి పథకం ప్రతి ఇంటికి చేరిందని అలాంటప్పుడు దుష్ట చతుష్టయానికి ప్రజలు చోటివ్వరన్నారు. ఇదిలా ఉండగా, 2024 ఎన్నికలకు ముందు, సీఎం జగన్ మొత్తం రాష్ట్రవ్యాప్తంగా అనేక సిద్ధం సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించుకున్నారు, అందులో భాగంగా నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా సీఎం జగన్ తన క్యాడర్‌తో 'సిద్ధం' సమావేశాలు ప్రారంభించనున్నారు. ఈసారి సీఎం జగన్ తో పాటు వారి కార్యకర్తలు కూడా తనతో చేతులు కలిపి దుష్ట శక్తులను ఎదుర్కొనేందుకు సిద్ధమవ్వాలని సూచించారు. తమ కూటమిని అలాగే ఉంచేందుకు పోరాడుతున్న ప్రతిపక్షాలకు పీడకలలు ఇస్తూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లాన్ చేసింది. ఈ కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేసేందుకు, పార్టీ మద్దతుదారులను మళ్లీ సీఎం జగన్ గెలిపించేలా చేసేందుకు పార్టీ తనదైన రీతిలో ఏర్పాట్లు చేసింది. 2019 ఎన్నికల ముందు వైసిపి నిర్వహించిన ప్లీనరీ పార్టీ క్యాడర్ కి కిక్ ఇస్తే... ఇప్పుడు ఉత్తరాంధ్ర వహించిన సభ కూడా అదే విధంగా ఉంది. ఎన్నికల శంఖం పూరించగానే జిల్లాల వ్యాప్తంగా ఉన్న వైసీపీ క్యాడర్ కార్యరంగంలోకి దిగాలని సూచించారు. ఇప్పటివరకు పార్టీ అభ్యర్థులకు సమయం కేటాయించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇకనుంచి క్యాడర్లో ఉత్సాహాన్ని నింపేందుకు జిల్లాల పర్యటనలు చేయడానికి నిర్ణయించుకున్నారు. 25 పార్లమెంటు నియోజకవర్గాలలో సభలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లుగా సమాచారం అందుతుంది. ముఖ్యంగా రాజధాని ప్రాంతాల్లో సామాజిక కోణాన్ని కూడా ప్రయోగించనుంది. ఈ తరుణంలో యుద్ధ సామాగ్రిని సిద్ధం చేస్తోంది.

**సిద్ధం కోసం ప్రత్యేక సన్నాహాలు?**

మీడియా, సోషల్ మీడియాలో ఈవెంట్ పై సందడి సృష్టించేందుకు, పార్టీ రాష్ట్రవ్యాప్తంగా అనేక హోర్డింగ్‌లు, బ్యానర్‌లను "సిద్ధం" అనే టైటిల్‌తో పెట్టింది, ఇందులో ఆ ముఖ్యమంత్రిని చిత్రీకరించారు. ఎలాంటి సవాల్ వచ్చినా స్వీకరించేందుకు జగన్ సిద్ధంగా ఉన్నారనే సందేశాన్ని తీసుకువచ్చారు. అంతేకాకుండా, పార్టీ సోషల్ మీడియాలో 'ఓ వైసీపీ కార్యకర్తలారా' అనే ప్రత్యేక పాటను విడుదల చేశారు. ఇది ప్రత్యేకంగా సిద్ధం ప్రచారం కోసం రూపొందించిన పాట. ఇప్పటికే ఈ పాట ప్తి అభిమాని ఫోన్ లో మారుమోగుతుంది. సీఎం జగన్ క్యాడర్ దగ్గరకు స్వయంగా వెళ్లి మాట్లాడేందుకు, క్యాడర్ కు ప్రత్యేక అనుభూతిని కలిగించడానికి ప్రతి సభా వేదిక వద్ద ప్రత్యేక ర్యాంప్‌ను రూపొందించాలని భావిస్తున్నారు. సీఎం జగన్ ప్రతి నియోజకవర్గానికి చెందిన కార్యకర్తలతో సంభాషించేలా ర్యాంపు ల ఏర్పాటు ఉంటుంది. పార్టీ క్యాడర్ మణికట్టుపై సిరా వేసినట్లు ముద్ర పడుతోంది. ఇది పార్టీ పట్ల వారి విధేయత మరియు మద్దతును కూడా తెలియజేస్తుంది. ప్రతిపక్ష నేతలందరూ రాష్ట్రానికి అన్యాయం చేశారంటూ ఒకే సమయంలో కీలక సందేశం పంపుతూ పార్టీ కార్యకర్తలను కట్టిపడేసేందుకు పార్టీ ప్రత్యేక గేమ్‌ను రూపొందించినట్లు సమాచారం. కటౌట్‌లతో పాటు, ఈ పార్టీలన్నీ రాష్ట్ర ప్రజలకు ఎలా అన్యాయం చేశారో తెలిపే కరపత్రాన్ని కూడా కార్యకర్తలకు పంపిణీ చేస్తున్నారు. కరపత్రం చదివి, ఈ నాయకులపై కొట్టండనే వారిలో ఉత్సాహాన్ని నింపుతున్నారు. కరపత్రంలో చంద్రబాబు నాయుడు/టీడీపీ – అన్యాయంగా చేసిన రాష్ట్ర విభజనను అంగీకరించి ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేసినందుకు పవన్ కళ్యాణ్/జనసేన : రాష్ట్రానికి అన్యాయం చేసిన వారందరికీ మద్దతిచ్చి ప్రజలను మోసం చేస్తున్నందుకు. రాహుల్ గాంధీ/కాంగ్రెస్: రాష్ట్రాన్ని అన్యాయంగా విభజించి, హైదరాబాద్‌ను లాక్కొని తెలంగాణకు అప్పగించినందులకు అని ప్రజలకు తెలియజేసే విధంగా వైసిపి అన్ని పత్రాలను సిద్ధం చేస్తోంది. మొత్తం మీద 2024 సార్వత్రిక ఎన్నికలను కురుక్షేత్ర సంగ్రామంతో పోల్చిన జగన్ ప్రతిపక్షాలను దుష్ట చతుష్టయం, కౌరవులతో పోల్చిన జగన్ వైసీపీ సైన్యమును పోల్చుతూ యుద్ధంకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా క్రెడాయ్ ఎక్స్‌పో ప్రారంభం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ పెట్టుబడితో సొంత ఇంటిని సాకారం చేసేందుకు క్రెడాయిర్ సంస్థ ముందుంటుందని పలువురు వక్తలు అన్నారు. శనివారం గుంటూరు రింగ్ రోడ్డులోని సిద్దార్థ కన్వెన్షన్‌లో 'క్రెడాయిన్



ఎక్స్‌పో'ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని, మేయర్ కావటి మనోహరనాయుడు, ఎమ్మెల్యే సుచరిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఆయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మేయర్ కావటి మాట్లాడుతూ ప్రాపర్టీ షో వల్ల ఎంతో మందికి చాలా ఉపయోగం ఉంటుందని, పేద, మధ్యతరగతి ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ ఆళ్ల శివారెడ్డి, ఎ.పి. ప్రెసిడెంట్ రమణారావు, ఏపీ జనరల్ సెక్రెటరీ బి.శ్రీనివాసరావు,క్రెడాయ్ గుంటూరు చైర్మన్ ఆరుమళ్ళ సతీష్ రెడ్డి,ప్రెసిడెంట్ మామిడి రాము,సెక్రటరీ తియ్యగూర వినోద్ రెడ్డి,ఇతర క్రెడాయ్ సభ్యులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, బిల్డర్లు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారుల చేతివాటం

**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండలంలో రెవెన్యూ అధికారుల పనితీరు కంచే చేను మేసిన చందంగా మారింది. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు దళారులకు, ఆక్రమణదారులకు ఆసరాగా నిలుస్తున్నారు. భూముల ధరలు విపరీతంగా పెరగడంతో దళారులు, రెవెన్యూ అధికారులతో మిలాఖత్ అవుతున్నారు. రికార్డులను తారుమారు చేస్తున్నారు. తిరిగి ఆ భూములను అక్రమంగా విక్రయిస్తున్నారు. మండలంలోని మృత్యుంజయపురం గ్రామంలో ఆన్లైన్ నందు నమోదు ప్రక్రియ అక్రమ తంతు జోరుగా కొనసాగుతోంది. అందుకు 368–2సర్వే నంబర్‌లోని భూమి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. అందులో ఈ భూమికి సంబంధంలేని వ్యక్తులు, పట్టా దారు పాసు పుస్తకాలు తయారు చేయించుకున్నారు. ఈ తతంగమంతా విలేజ్ రెవెన్యూ అధికారి కనుసైగలో నడుస్తోంది. రెవెన్యూ అధికారులు ఆమ్యామ్యాలు తీసుకుని అక్రమ పట్టా పాసు పుస్తకాలు, తప్పుడు రికార్డులు తయారు చేస్తున్నారు. మృత్యుంజయ పురం గ్రామ పరిధిలో అసైన్మెంట్ ల్యాండ్ 1996 సంవత్సరంలో సుమారుగా 400ల య కరముల భూమిని అసైన్మెంట్ కమిటీ వేసి అప్పట్లో అర్హుల అందరికీ ప్రభుత్వం వారు పట్టాలు పంపిణీ చేసి యున్నారు. సర్వే నెంబర్ సబ్ డివిజన్ చేసి యున్నారు. అప్పట్లో మాకు అనగా అలోకపు హనుమాయమ్మ పేరుమీద య.1–50 సెంట్లుకు పట్టా ఇచ్చి యున్నారు. పాస్ పుస్తకము,1బి,అడంగల్ మంజూరు అయి ఉన్నవి. రీసెంట్ గా ప్రభుత్వం వారు నిర్వహించిన రీ–సర్వేలో మా పేరు తొలగించి మా భూమిని వేరే వారి పేరు ఎక్కించి వారికి ఆన్లైన్ చేసి ఉన్నారు. గ్రామ సర్వేయర్ ని, గ్రామ రెవెన్యూ అధికారిని ఎన్నిసార్లు అడిగిన మా ఇష్టం వచ్చినట్టు చేస్తామని సమాధానం చెబుతున్నారుఅని అన్నారు. గతంలో ఇచ్చిన అసైన్ కమిటీ లిస్ట్‌కు రీ–సర్వే చేసిన లిస్టుకు ఎటువంటి సంబంధంలేదు. గ్రామ సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారులు వారి ఇష్టం వచ్చినట్టుగా రీ–సర్వే చేసినారు అని తెలిపారు. అసైన్మెంట్ కమిటీ మంజూరు చేసిన లబ్ధిదారులకు ప్రస్తుతం రీ–సర్వేలో ఉన్న లబ్ధిదారులకు ఏమాత్రం సంబంధం లేదు. ఏ విధమైన ఆధారములు లేకుండా గ్రామ సర్వేయ ర్,గ్రామ రెవెన్యూ అధికారి కొంతమంది మీద కక్షపూరితముగా వ్యవహరించి వారికి నచ్చిన వారి పేర్లు నమోదు చేసి మిగిలిన వారి పేర్లు ప్రభుత్వం భూమిగా చూపిస్తూ వారికున్న అధికారమును దుర్వినియోగం పరిచి చిన్న సన్నకారు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు డీకే భూములపై సంబంధిత అధికారులు స్పందించి, పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.




**నేటిదినపత్రి సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

ఏపీలో ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ప్రధాన పార్టీలన్నీ ప్రచార భేరీ మోగిస్తున్నాయి. ఎవరికివారు యుద్ధానికి సిద్ధమని ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే సిట్టింగ్ స్థానాల్లో మార్పులు, చేర్పులతో పొలిటికల్ హీట్ పెంచిన అధికార వైసీపీ మరింద దూకుడు పెంచింది. సిద్ధం సభలతో ఎన్నికల శంఖారావం పూరించింది. విశాఖ జిల్లా భీమిలిలో నిర్వహించిన తొలిసభలో.. విపక్షాలపై విమర్శలబాణాలు ఎక్కు పెట్టారు సీఎం జగన్. ఎన్నిలకు సన్నద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అధికార వైసీపీకి ధీటుగా సిద్ధమవుతున్నాయి ప్రతిపక్షాలు. జనసేనతో జట్టుకట్టిన టీడీపీ.. రా, కదలిరా అంటూ బహిరంగసబలు నిర్వహిస్తోంది. పీలేరు సభలో ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన చంద్రబాబు సిద్ధం పేరిట వైసీపీ ఏర్పాటు చేస్తున్న సిద్ధం సభలపై సెటైర్లు వేశారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ఏపీ ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఇన్నాళ్లూ లైమ్‌లైట్‌లో లేదనుకున్న కాంగ్రెస్ కూడా.. కొత్త నాయకత్వంలో కదనోత్సాహం చూపిస్తోంది. ఏపీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన వైఎస్ షర్మిల.. జిల్లాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తూ క్యాడర్‌లో మళ్లీ జోష్ నింపే ప్రయత్నం చేస్తున్నారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ.. విమర్శలు గుప్పిస్తున్నారు. ఏపీలో పాగా వేసేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్న భారతీయ జనతాపార్టీ సైతం తన శ్రేణు లను అలర్ట్ చేసింది. పొత్తుల సంగతి ఇంకా తేలనప్పటికీ పార్టీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేలా కేడర్‌కు దిశానిర్దేశం చేస్తోంది. మొత్తానికి ఏపీలో పొలిటికల్ బీపీ పెరిగినట్టు కనిపిస్తోంది. ఎన్నికల యుద్ధానికి అంతా సిద్ధమవుతున్న వేళ ముమ్ముందు ఈ పోరు ఏ స్థాయికి చేరుతుందో చూడాలి.

# బావ కళ్లలో ఆనందం కోసం...

(మొదటి పేజీ తరువాయి)

చేసుకుంటూ ప్రభుత్వాన్ని సైతం అభాసుపాలు చేస్తూ యధేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇది ఎక్కడో కాదు సుమా... పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం, ముప్పాళ్ళ మండలంలో జరుగుతున్న తీరు ఇది. ప్రతి డ్వాక్రా సభ్యురాలు గ్రామ సమాఖ్య ద్వారా తమ గ్రూపు తరుపున కొంత సొమ్మును స్త్రీ నిధి ద్వారా దాచు కుంటుంటారు. ముప్పాళ్ళ మండలంలో మొత్తం1034 గ్రూపు లున్నాయి. వాటిల్లో 10 లేక 12 మంది మహిళలు గ్రూపు సభ్యులుగా ఉన్నారు. వారికి మెరుగైన సేవలందించేందుకు మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించారు. ముప్పాళ్ళ, పలుదేవర్లపాడు, మాదల సెక్టార్లకు ఇద్దరు సీసీలు విధులు నిర్వహిస్తున్నారు. వారిలో ముప్పాళ్ళ సెక్టార్ కు సీ. సీ గా మూడేళ్ళ క్రితం నాగమల్లేశ్వరరావు విధుల్లో చేరారు. అప్పటి నుంచి ముప్పాళ్ళ సెక్టార్ పరిధిలో ఉన్న గ్రామాల వీఓఏ ల ద్వారా తనదైన శైలిలో అక్రమాలకు తెరదీశారు. ఒక్కో గ్రూపు కు బ్యాంకు ద్వారా రుణం పొందేందుకు లక్ష రూపాయలకు, వెయ్యి రూపాయలు చొప్పున వసూలు చేశారు. ఇది చాలదు అన్నట్లుగా డ్వాక్రా మహిళలు పొదుపుగా దాచుకున్న సొమ్మును కూడా పక్కదారి పట్టించారు. గత ఏడాది దమ్మాలపాడు లోని 15 గ్రూపుల సభ్యులు రూ.2లక్షల 04వేల 550లు జమ చేసియున్నారు. ఐవీఆర్ఎస్ ద్వారా ఆన్లైన్లో సీసీ జమ చేయాల్సి ఉండగా కేవలం కొంత మాత్రమే జమ చేసి మిగిలిన సొమ్ము స్వాహా చేశారని తెలిసింది. యెహోవా నా కాపరి గ్రూపు సభ్యులు రూ.22,500లు చెల్లించగా కేవలం రూ.72లు మాత్రమే జమ చేశారు. శ్రీసరస్వతి గ్రూపుసభ్యులు రూ.35,000లు కట్టగా ఆన్లైన్ లో కేవలం రూ.18,750లు మాత్రమే జమ చేశారు. త్రికోటేశ్వర గ్రూపు సభ్యులురూ.15,000 కట్టగా రూ.12,900 లు మాత్రమే జమ చేశారు. ఇలా స్త్రీ నిధి కి సంబందించిన సొమ్మును పక్కదారి పట్టించారు. ఈ విషయం బయట పడటంతో మిగిలిన గ్రూపు సభ్యులలోను ఆందోళన నెలకొంది. కేవలం ఒక్క గ్రామంలోనే మూడు గ్రూపులకు సంబందించిన లావాదేవీలు మాత్రమే ఇలా ఉంటే మిగిలిన సంఘాలలోని స్త్రీనిధి సొమ్ము పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎంత మేర నిధులు స్వాహా అయ్యాయో విచారణలో తేలాల్సి ఉంది. విచారణ చేస్తారో... అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్ళకు తలొగ్గి కప్పి పుచ్చుతారో.. వేసి చూద్దాం..

**ఆ సీసీకి నోటి దురుసు ఎక్కువే...!?**

సీసీ పనితీరును, నోటీసు దురుసుతనాన్ని ప్రశ్నించిన సర్పంచ్లను, అధికార పార్టీ నాయకులను సైతం అమాత్యులు (మంత్రి) తమ సమీప బంధువేనని, కొందరికైతే మా బావ గారని చెప్పుకుంటూ, మీరు ఎవరికి చెప్పుకున్నా ఏమీ కాందంటూ బీరాలు పలుకుతూ తనదైన శైలిలో వసూళ్ళు చేపడుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు సైతం ఇలాంటి అధికారుల ప్రవర్తనతో గ్రామాల్లో అభాసుపాలయ్యే పరిస్థితి నెలకొంది. ఇవన్నీ తెలిసినా కూడా ఏమీ తెలియనట్లుగా ఏపీఎమ్ సైతం సదరు సీసీకి అండగా ఉండటంతోనే ఈ వ్యవహారం దాపురించిందని ఐకేపీ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐకేపీ లోని వీఓఏ (యానిమేటర్లు)లు కూడా సదరు సీసీకి భయపడి పెద్ద మొత్తంలోనే ముడుపులు ఇవ్వటం తోనే గ్రామస్థాయిలో వారి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందనే ఆరోపణలు మండలంలో బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సంబంధిత సి సి పై విచారణ చేపట్టి, పొదుపు డబ్బును తిరిగి జమ చేయించి, అక్రమ వసూళ్ల ను అరికట్టాలని,అతనిపై తగుచర్యలు తీసుకోవాలని, గ్రామ వీఓఏ (యానిమేటర్లు) పిర్యాదు చేసినట్లు సమాచారం.

# వరికపుడిశల లిఫ్టు ఇరిగేషన్ పనులు ప్రారంభించాలి

- అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా
- నరసరావుపేటలో ర్యాలీ
- జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్రేకత

నరసరావుపేట, మేజర్‌న్యూస్

వరికపుడిశల లిఫ్టు ఇరిగేషన్ పనులు వెంటనే ప్రారంభించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అఖిలపక్షాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా శనివారం నిర్వహించారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా టిడిపి, జనసేన, సిపిఎం, సిపిఐ , వరికపుడిసెల సాధన కమిటీ వాళ్ళు దాదాపు 100 మంది కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. అంత మంది రావటంతో అంతమందిని కలెక్టర్ కార్యాలయంలో లోపలికి పంపించమని ప్రధాన గేటు ముందు పోలీసులు అడ్డగించారు. దాంతో తెలుగుదేశం సిబ్బంది అక్కడే కూర్చుని ధర్నా చేశారు. ఒక తెలుగుదేశం కార్యకర్త పోలీసులపై అభ్యకర పదజాలం వాడటం వల్ల ఉద్రిక్తత ఏర్పడింది. అతన్ని పోలీసులు అరెస్టు చేసే తీసుకెళ్లారు. దాంతో అతని విడిచి పెట్టాలని తెలుగుదేశం పార్టీ పట్టుపట్టి పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. దాదాపు మూడు గంటల పాటు సాగినాయి ఈ ఆందోళనలో ఎట్టకేలకు పోలీసులు అదుపులోకి తీసుకున్న తెలుగుదేశం కార్యకర్తను విడిచిపెట్టారు. కలెక్టర్ కార్యాలయంలో అందుబాటులో లేకపోవడం వల్ల డిఆర్ఓ వినాయకం కార్యాలయం నుంచి ప్రధాన గేటు వద్దకు చేరుకుని తెలుగుదేశం సభ్యుల నుంచి వినతిపత్రం తీసుకున్నారు. దాంతో ఆరుందోళన విరమించారు. ఈ



సందర్భంగా జివి ఆంజనేయులు మాట్లాడుతూ రైతుల యొక్క సమస్యలను జిల్లా కలెక్టర్ వివరించి రిప్రజంటేషన్ ఇవ్వటానికి వచ్చిన కార్యకర్తలు, రైతుల పై పోలీసులు అన్యాయంగా లాఠీ ఛార్జ్ చేయటం దుర్మార్గమని, ఈ వైసిపి ప్రభుత్వం రైతులను చిన్న చూపు చూస్తోందని ఆవేదన వ్యక్తం అన్నారు. వరికెపూడిశెల ప్రాజెక్ట్ శంఖుస్థాపన పేరుతో ముఖ్యమంత్రి జగన్ పల్నాడు జిల్లా ప్రజలను మరొక సారి మోసం చేశారని, ఐదు సంవత్సరాల నుంచి కాలయాపన చేసి, శంఖుస్థాపన చేసి 78 రోజుల అవుతున్నప్పటికీ ప్రభుత్వం ఇంత వరకు రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు. ఇంత వరకు పర్యావరణ కు అనుమతులు తీసుకురాకుండా, శంఖుస్థాపన చేసి ఏ విధంగా వరికెపూడిశెల ప్రాజెక్ట్ ను కట్టాలని చూస్తున్నారని డిమాండ్ చేసారు. ముఖ్యమంత్రి హెూదాలో ఉండి రైతులను మోసం చేయటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆనాడు చంద్రబాబు ఫేస్ వన్ కింద 360 కోట్లతో నిధులు మంజూరు చేస్తే, ఈ ప్రభుత్వం వాటిలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు. ఎన్నికలు వస్తున్న సమయంలో 6 నెలల ముందు శంఖుస్థాపన చేసి




ప్రజలను మోసం చేయాలని చూస్తుందని, రాబోయే టిడిపి – జనసేన ప్రభుత్వ హయాంలో వరికెపూడిశెల ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తామన్నారు. జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ అధికారం లోకి వచ్చి సంవత్సరం లోపే వరికెపూడిశెల ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ , స్థానిక మాచెర్ల ఎమ్మెల్యే అయితే ప్రాజెక్ట్ ను పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరందిస్తానని, లేకుంటే ఓటు కూడా అడిగానని అనేక మాట్లాడు చెప్పి ప్రజలను మభ్య పెట్టారని అన్నారు. వరికెపూడిశెల ప్రాజెక్ట్ కు పర్యావరణ అనుమతులు లేకుండా, నిధుల కేటాయింపు కూడా లేకుండా గత సంవత్సరం నవంబర్ 15వ తేదీన ముఖ్యమంత్రి జగన్ మాచెర్ల వచ్చి అట్టహాసంగా శంఖుస్తాపన చేసి ప్రజలను మరొక సారి మోసం చేశారన్నారు.

వైసిపి ప్రభుత్వం వచ్చాక ఈ జిల్లా లో ఒక్క ఎకరాకు రైతుకు నీళ్లు అందించిన పాపాన పోలేదని, జిల్లా లో ఉన్నటువంటి నీటిపారుదల శాఖ మంత్రి ఉండి కూడా రైతులను మోసం చేసారని అన్నారు. జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం ప్రకటించిన 340 కోట్ల రూపాయలను ప్రాజెక్ట్ పై స్పెషల్ ఎకౌంట్ పెట్టి అందులో నిధులను కేటాయించి ప్రభుత్వం యొక్క చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేసారు. చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ వరికెపూడిశెల ప్రాజెక్ట్ ను శంఖుస్థాపన చేసి ప్రజలను మోసం చేసిన ఏకైక వ్యక్తి జగన్మోనరెడ్డి అని అన్నారు. చిత్తసుద్ధి ఉన్నటువంటి ముఖ్యమంత్రి అయితే ఎన్నికల ముందు ప్రాజెక్ట్ ను శంఖుస్థాపన చేయరని అన్నారు. అప్పట్లో చంద్రబాబు పట్టిసీమ ను శంఖుస్థాపన చేసిన సంవత్సరానికి ప్రారంభించారని అన్నారు. ఈ ముఖ్యమంత్రి చెప్పేవి అన్ని అబద్దాలే నని, స్థానిక జిల్లాలో ఉన్నటువంటి అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా ప్రాజెక్ట్ గురించి నిలదీయలేని అసమర్ధులని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు పూదోట సునీల్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరా రెడ్డి, రైతు నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, గుర్రం పూర్ణచంద్రావు, నాణయ్య, శివయ్య , అంబటి సోంబాబు, కడియం కోటి సుబ్బారావు, వరికెపూడిశెల ప్రాజెక్ట్ సాధన కమిటీ సభ్యులు భూక్యా రాంజీ నాయక్, పల్నాడు శ్రీను, కోటయ్య, హనుమంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, రాపర్ల జగ్గారావు, కోసూరి వీరరాఘవులు, నాయకులు కుమ్మెత కోటిరెడ్డి, కోటా నాయక్, పోనుగోటి శ్రీనివాసరావు, శాఖమూరి మారుతి, రఫీ, ఉమర్, శ్రీకాంత్, చప్పిడి రాము, దాసరి ఉదయ్ శ్రీ, మానుకొండ జాహ్నవి మరియు అఖిలపక్షం సభ్యులు పాల్గొన్నారు.

## బొల్లా ను సత్కరించిన శంకర్ నాయక్



వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం నందు శాసనసభ్యులు బొల్లా బ్రహ్మానాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యస్ టి కమీషన్ మెంబర్ వడిత్యా శంకర నాయక్ , దుశ్యాలువ పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఆయనవెంట వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రైమరీ ఇంట్రా స్కూల్స్ స్పోర్ట్స్ మీట్



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి భాష్యం పాఠశాలలో ప్రైమరీ ఇంట్రా స్కూల్స్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కో– కో అసోసియేషన్ సెక్రటరీ దాసరి కోటేశ్వరరావు విచ్చేసి మాట్లాడుతూ... ఆరోగ్యకరమైనటువంటి వాతావరణమే చక్కని సమాజాన్ని రూపొం దిస్తుందని ,విద్యార్థి దశలోనే బాల బాలికలు ఆరోగ్యవంతులుగా ఉండ డానికి క్రీడలు దోహదపడతాయని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలో ఈ విధమైనటువంటి ఆటల పోటీలు నిర్వహించడం భాష్యం వారి ఔన్న త్యానికి ప్రతీక అని కొనియాడారు. విద్యార్థులకే కాక వారి తల్లిదం డ్రులకు కూడా ఆటలపోటీలు నిర్వహించడం విశేషమని తెలిపారు. గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. సంస్థల జెడ్ ఇ ఓ ఎం.హృదయ్ రాజ్ మాట్లాడుతూ... విద్యా విధానం లో విద్య వ్యవస్థలకుభాష్యం సంస్థ తలమానికమని పేర్కొన్నారు. పాఠ శాల ప్రిన్సిపాల్ ఆర్.సుందర్ మాట్లాడుతూ... విద్యార్థులు కేవలం చదువుల కోసం తరగతి గదిలోనే కాదు మనోసవికాసానికై క్రీడల్లోనూ రాణించాలని, ఇలాంటి కార్యక్రమాలు చేయడంలో భాష్యం ఎప్పుడూ ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాంప్స్ హెచ్ఎం.వి. భార్గవి, బోధన, బోధ నేతల సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్



వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగానేత్ర వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీ యమని మాచర్ల అర్బన్ ఎస్ఐ సౌందర్య రాజన్ అన్నారు. శనివారం నంద్యాల శాంతిరాం మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ సహకారంతో నిర్వహించిన నేత్ర శిబిరాన్ని ఎస్సై సౌందర్య రాజన్ ప్రారంభించి ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ నేత్రంపై శ్రద్ధ కలిగి ఉండాలని, కంటి చూపు లేకపోతే మనము ఏమి చూడలేమన్నారు. ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని, శు క్ల%శీ%ము దిరితే తక్షణమే ఆపరేషన్ చేయించుకోవాలని కోరారు. క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావుమాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు, సంపాదనలో కొంతమేర ఖర్చు పెట్టాలని కోరారు. అన్ని దానాల్లో నేత్రదనం గొప్పదని, మరణించిన తర్వాత నేత్రం దానం చేస్తే ఆ నేత్రం మరొ ఒకరికిచూపునిస్తుందన్నారు. నేత్ర శిబిరంలో 150 మందికి కంటి పరీక్షలు ఆపరేషన్ కొరకు నంద్యాల వైద్యశాలకు 90 మంది వెళ్లారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా ఆఫీసర్స్ పోలిశెట్టి పిచ్చయ్య, తిరువీధి వెంకట నాగేశ్వరావు, చందోలు నాగేశ్వరావు, శాంతిరాం మెడికల్ కాలేజీ ప్రతినిధులు మూర్తి, ఆది,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట మండలం గురవాయిపాలెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాజీ ఎంపీ టీసీ జొన్నలగడ్డ రాజు కుటుంబ సభ్యులకు రూ . 50,000 లు ఆర్థిక సహాయాన్ని పేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శని వారం పార్టీ కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



## కన్నా ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి వలసల వెల్లువ







సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రధాన నాయకులతో పాటు 300 మంది కార్యకర్తలు శనివారం సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో, రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చం నాయుడు సమక్షంలో తెలుగు పార్టీలో చేరారు. డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ, ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ సయ్యద్ మహబూబ్, ఉమ్మడి గుంటూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం సెక్రటరీ అంకాళ్ళ రాంబాబు, సత్తెనపల్లి పురపాలక సంఘం 11వ వార్డు వైకా పా కౌన్సిలర్ గుజ్జర్లపూడి సతీష్, రాజుపాలెం మం డలానికి చెందిన గలబా సత్యనారాయణ, కాళహస్తి ఆదామ్, మిరియాల వెంకటేశ్వర్లు, మర్రి శ్రీలక్ష్మి, రాయ చంద్రశేఖర్ రెడ్డి, సవలం ఆనందరావు లు దేశం తీర్థం పుచ్చుకున్న వారిలో ఉన్నారు. వీరంతా తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీసు (మంగళగిరి) లో పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పి హృదయపూర్వకంగా ఆహ్వానించారు. వీరందరి ఆధ్వర్యంలో 300మంది వైసిపి కార్యకర్తలు తెలు గుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్ర మం లో నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పరుష పదజాలంతో దూషించిన జిల్లా కలెక్టర్‌ను విధుల నుంచి వెంటనే తొలగించాలి



## ఎన్.హెచ్.ఆర్.సి డిమాండ్

పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్

పిడుగురాళ్ల పట్టణంలో పల్నాడు జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో పల్నాడు జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షులు తాళ్లూరి సౌరిబాబు మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా భారత్ పాకిస్థాన్ బోర్డర్లో తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఎన్నో సేవలు అందించిన రాజుపాలెం మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ జవాన్ బెల్లంకొండ సతీష్ అనే వ్యక్తి కొన్ని సంవత్సరాలుగా భారత్ పాక్ మధ్య జరుగుతున్న యుద్ధాల్లో విరోచితంగా పోరాడి పాకిస్తాన్ తీవ్రవాదులను హతమార్చడం జరిగింది. అందులో భాగంగా పుల్వామా ఘటనకు సంబంధించి దాడులు జరగగా ఆ ఘటనలో కొన్ని అను బాంబులకు సంబంధించిన ప్రాణవాయువులు అతని శరీరంలో ఉండిపోవటంతో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ వారు అతనికి 78% డిసబులిటీగా ప్రకటించి స్వదేశానికి పంపడం జరిగిందని,అతనికి ప్రభుత్వపరంగా ఐదు ఎకరాలు స్థలం, మూడు సెంట్లు భూమిని ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వం వారికి ఎన్నో అర్జీలు పెట్టుకుంటూ ఆఫీసులు చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. రాజుపాలెంలో గతంలో ఉన్న అధికారులు, ప్రస్తుతము ఉన్న జిల్లా కలెక్టర్ లోతోటి శివశంకర్,రాజుపాలెం మండలం డీటి నలిని 2006 నుంచి 2024 అనగా నేటి వరకు అతనికి న్యాయం చేయలేదు. అధికారుల నిర్లక్ష్యం వల్ల విసుకుగుచెంది, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ జవాన్ సోల్జర్ పల్నాడు జిల్లానేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వారిని సంప్రదించారు.

ఈ విషయంపై పల్నాడు జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతోటి శివశంకర్‌ను, రాజుపాలెం మండలం డీటి నలిని వివరణ కోరగా మొదట సానుకూలంగా స్పందించారు. వీరు బెల్లంకొండ సతీష్ కు ఇస్తానన్న స్థలమును ఓసి కులానికి చెందిన వారు ఆక్రమించుకోవడం జరిగిందని, వారికి పట్టా క్యాన్సిల్ చేసి వారంలో బెల్లంకొండ సతీష్‌కు రెండున్నర ఎకరాలు ఇస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు. ఇవ్వడం జరిగిందని, ఒక వారం ఆగి వస్తే మీకు పట్టా మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్ లోతోటి శివశంకర్‌ను తదుపరి మరలా వెళ్లి అడగగా అది ఇంతకు ముందు వేరే వారు పట్టా చేయించుకోవడం జరిగిందని, అది క్యాన్సిల్ చేయడం జరగదని,మాట మార్చడంతో బెల్లంకొండ సతీష్ కు ఇంక న్యాయం జరగదా సార్ అని ఒక మాట అడిగినందుకు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతోటి శివశంకర్ పల్నాడు జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షులు తాళ్లూరి సౌరిబాబును, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ జవాన్ అయిన బెల్లంకొండ సతీష్‌ను పరుష పదజాలంతో ఇష్టానుసారంగా తిట్టడం జరిగిందని,ఒక జిల్లా కలెక్టర్ గా ఉన్న మీరు ఈ విధంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని చెప్పినా లెక్కచేయకుండా పరుష పదజాలంతో తిట్టి వెళ్లడం జరిగిందన్నారు.దేశం కోసం ప్రాణాలర్పించడానికి సిద్ధమైన జవాన్ కి ఇలా అన్యాయం చేస్తూ న్యాయం చేయకపోతే.. సామాన్య మానవులకు ఏ విధంగా న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ లోతటి శివశంకర్ ఆర్మీ జవాన్‌కి న్యాయం చేయాలని లేని పక్షంలో దేశ వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కమిటీ సభ్యులందరూ సుప్రీంకోర్టు,హైకోర్టును ఆశ్రయించి కలెక్టర్ పై తగు చర్యలు తీసుకునే విధంగా చేస్తామని హెచ్చరించారు.

ఈకార్యక్రమంలో పల్నాడు జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ గౌరవాధ్యక్షులు వర్ల ఆదామ్, ప్రధాన కార్యదర్శి బోడెపూడి షాలెంరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏసుపోగు యోబు, జాయింట్ సెక్రెటరీ నెమలి కంటి శ్రీను, పబ్లిక్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నడికుడి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వర్ల వెంకటే శ్వర్లు, పత్రా బ్రహ్మం,జిల్లా కోఆర్డినేటర్ బి.మరియ బాబు, గురజాల నియోజకవర్గం అధ్యక్షులు నాయిని కోటి, పెదకూరపాడు నియోజకవర్గం అధ్యక్షులు రామచంద్రపు కోటి, సత్తెనపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## షర్మిల రాకతో కాంగ్రెస్ పునరుత్తేజం



రెంటచింతల మేజర్‌న్యూస్

వైయస్ షర్మిల రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్ర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల్లో నెలకొన్న నూతనోత్సాహంతో రాష్ట్ర కాంగ్రెస్ కు పునరుత్తేజం,వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వ ప్రేరణతో రామరాజ్యం పాలన రానున్నదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాగిడి ప్రతాప్‌బాబు అన్నారు. శుక్రవారం రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గుంటూరుకు వచ్చిన సందర్భంలో మండల కాంగ్రెస్ నాయకులు మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆమెతో సమావేశమైన అనంతరం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆహ్వానితుడు గిడుగు రుద్రరాజు, ఏఐసీసీ సభ్యులు కొప్పుల రాజుతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని వివరించారు. శనివారం రెంటచింతలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతాప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. వైయస్ షర్మిల నాయకత్వంలో తాము పనిచేస్తున్నందుకు గర్వపడుతున్నామని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. సమావేశంలో సీనియర్ నేత కర్నాటి కోటయ్య పాల్గొన్నారు.

## ప్రసవాలు ప్రభుత్వాసుపత్రిలో జరిగేలా చూడాలి



రెంటచింతల మేజర్‌న్యూస్

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా వైద్యులు సిబ్బంది కృషి చేయాలని డి ఎం హెచ్ ఓ హనుమకుమార్ సూచించారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని పల్నాడు జిల్లా డీఎంహెచ్ వో హనుమ కుమార్ ఆకస్మిక తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ గర్భిణులకు సలహాలు సూచనలు ఇస్తూ, కంటికి రెప్పలా కాపాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేలా చూడాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించాలన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వర్తిస్తేనే ప్రజలకు మనపై విశ్వాసం కలుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో కీలక సేవలు అందిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పీహెచ్సీల వైద్యులు, ఆశాలు, ఏఎన్ ఎం లు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. సమావేశంలో తనిఖీల బృందం డాక్టర్ నీలకంతేశ్వరరావు, సురేఖ, ఉన్నూర్, స్థానిక వైద్యులు కృష్ణారెడ్డి, సూపర్వైజర్ నాగేశ్వరరావు, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ రామానుజ చిన జీయర్ స్వామి రాకతో.. జై శ్రీరాం నామంతో మార్మోగిన పట్టణం



పిడుగురాళ్ల రూరల్ మేజర్‌న్యూస్

ప్రజాశక్తి నగర్‌లో వేంచేసియున్న శ్రీ సువర్చల ప్రసన్నాంజనేయ స్వామి వారికి జరిగే 17వ కళ్యాణ రథోత్సవ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు కనిగిరి శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు శ్రీ చిన్న జీయర్ స్వామి వారు పట్టణానికి వేంచేశారు.ఈ సందర్భంగా జానపాడు రోడ్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో మహిళలు పూలబుట్టలతో స్వామివారికి ఆహ్వానం పలికి, అనంతరం ఊరేగింపుతో ఆంజనేయస్వామి దేవస్థానం దగ్గరకు మహిళలు పూల బుట్టలతో చిన్న జీయర్ స్వామిని పల్లకిపై ఊరేగింపుతో తీసుకు వెళ్లడం జరిగింది. ప్రసన్నాంజనేయ స్వామి వారికి పూలతో అభిషేకం జరిగాక చిన్న జీయర్ స్వామి భక్తులకు ప్రవచనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, దేవస్థాన కమిటీ సిబ్బంది పట్టణ ప్రముఖులు, భక్తులు, మహిళలు అనేకమంది పాల్గొని స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు.

## సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ముడేల



పిడుగురాళ్ల రూరల్ మేజర్ న్యూస్

మండలంలోని పెద్ద అగ్రహారం గ్రామంలో క్యాంప్ పక్కన రజక బజారు రోడ్డుకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ముడేల వెంకటేశ్వర రెడ్డి,సర్పంచ్ జంగిడి శ్రీనివాసరావు, పెదఅగ్రహారం సర్పంచ్ మాజీ సర్పంచ్ పెద్ద అగ్రహారం ఎంపీటీసీ సభ్యులు రాంకోటేశ్వర,మాజీ సొసైటీ అధ్యక్షులు జంగిటి రాంకోటేశ్వరావు, భీమవరపు నాగిరెడ్డి, బ్రాహ్మణపల్లి ఎంపీటీసీ సభ్యులు పెద అగ్రహారం గ్రామ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## త్రిమూర్తి సీడ్స్ ఆధ్వర్యంలో కోనంకిలో పంట పరిశీలన




పిడుగురాళ్ల రూరల్ మేజర్‌న్యూస్

మండలంలోని కోనంకి గ్రామంలో త్రిమూర్తి సీడ్స్,కంపెనీ వారి అధ్వర్యంలో పంట పరిశీలన కార్యక్రమం నిర్వహించారు.త్రిమూర్తి సీడ్స్ కంపెనీ వారి టిఎంపిహెచ్ 416 మిర్చి విత్తనం రకంలో వచ్చిన దిగుబడిని వివరిస్తూ మిర్చి రంగు మీద పిరిశీలిన చేశారు.ఈ సందర్బంగా ఏరియా మేనేజర్ వడితే శంకర్ నాయక్ మాట్లాడు తు,త్రిమూర్తి సీడ్స్ మిర్చి మంచి రంగు కలిగి,మంచి మార్కెట్ ధర పలకటానికి అవకాశం ఉంటుందన్నారు.ఈ సందర్భంగా ఏజీఎం, ఎం నరసారెడ్డి రెడ్డి వీడియో కాన్ఫరేషన్ లో రైతుతో మాట్లాడి ఆనంద యక్తం చేశారు.పొలం యజమాని కోనేగంటి లచ్చి రెడ్డి పొలంలో మొదటి కొత్తలోనే 20 కింటాల దిగుబడి వస్తుందని ఆనందం వ్యక్తపరిచారు.ఇంకా ఎకరానికి 20 కింటాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చెక్ డ్యాం నిర్మిస్తే గ్రామాల్లో నీటి ఎద్దడి తగ్గుతుంది



దాచేపల్లి మేజర్‌న్యూస్

దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని నాగులేరుపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నాగులేరు పై బ్రిటిష్ కాలంలో నిర్మించిన చెక్ డ్యాం కొట్టుకొని పోయింది నాగులేరుపై చెక్‌డ్యాం లేకపోవుటవలన వచ్చిన వరద నీరు వచ్చినట్లుగానే నిలువ లేకుండా కృష్ణానదిలో కలిసిపోతున్నాయి. ఈ చెక్ డ్యాం లేకపోవటం వలన నాగులేరు పరిసర ప్రాంతాల్లో ఉన్న భూగర్భ జలాలు అడుగంటి బోర్లలో నీరు రావడం లేదు.

రానున్నది వేసవికాలం కనుక మంచినీటి సమస్య తీవ్రంగా ఉంటుంది కనుక, దాచేపల్లి నగర పంచాయతీ కౌన్సిలర్ల విన్నపం మేరకు చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య నూతన చెక్ డ్యాం నిర్మాణం కొరకు ఐదు లక్షల నిధులు కేటాయించారు. కేటాయించిన నిధులతో వెంటనే పనులు చేపట్టాలని, మంచినీటి సమస్యకు పరిష్కారం చూపాలని 14వ వార్డు కౌన్సిలర్ షరీఫ్ నగర పంచాయతీ చైర్మన్ కు కమిషనర్ కు విన్నవించుకున్నారు

# భూగోళశాస్త్రం

## APPSC, TSPSC

## గ్రూప్-1, 2, జె.ఎల్., డి.ఎల్., నెట్, స్లెట్

# ఆర్ద్రత –అవపాతము

**1. హేజ్ అనగా ఏమి?**

1. పారిశ్రామిక ప్రాంతాల్లో కాలుష్యకారకాలచే ఏర్పడి ఉన్న పొగమంచు.
2. గాలిలో ఉన్న తడి, సాంద్రీకరణం చెందడం
3. అధిక వాతావరణ పీడనం వల్ల వాయువులు కుచించుకుపోయి వివిధ రకాల సాంద్రతలు ఏర్పడడం.
4. గాలిలో అట్టడుగున ఉన్న పొరలు, ఎక్కువ చల్లబడటం

**2. క్రింది వాటిని పరిశీలింపుము**

ప్రతిపాదన (ఎ) – నీరు ఆవిరిగా మారడానికి కొంతశక్తి అవసరం. ఆర్ద్రత నీటి ఆవిరిలో గుప్తోష్ణంగా నిక్షిప్తమవుతుంది.

కారణం (ఆర్)– ఈ గుప్తోష్ణం వాతావరణంలో అలజడులు, తుఫానులు ఏర్పడటానికి కారణమవుతుంది.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు, (ఆర్) నిజమైనది.

**3. అవపాతం అనగా ఏమి?**

1. గాలిలోని నీటి ఆవిరి వర్షం రూపంలో భూమి మీదకు చేరుకోవటం
2. నీటి ఆవిరి ఘనరూపంలో భూమికి చేరుకోవడం
3. నీటి ఆవిరి ద్రవ, ఘన రూపాలలో భూమిని చేరుకోవడం
4. వాతావరణంలో నీరు భాష్పీభవనం చెందడం.

**4. సాపేక్ష ఆర్ద్రతకి సంబంధించి సరైన అంశాలను పరిశీలింపుము.**

ఎ. సాపేక్ష ఆర్ద్రత ఉష్ణోగ్రతకు విలోమ సంబంధంలో ఉంటుంది.

బి. సాపేక్ష ఆర్ద్రతను శాతాలలో వ్యక్తపరుస్తారు.

సి. తుషార స్థానం దగ్గర సాపేక్ష ఆర్ద్రత నూరుశాతం ఉంటుంది.

డి. సాపేక్ష ఆర్ద్రత భూమధ్యరేఖ ప్రాంతాలలో ఎక్కువగా ఉంటుంది.

1. ఎ మరియు బి 2. బి మరియు సి 3 . ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**5. ఆర్ద్రత దేనిని సూచిస్తుంది?**

1. నీటిలో లవణీయత
2. వాతావరణంలోని నీటి ఆవిరిని
3. వాతావరణంలోని హైగ్రోస్కోపిక్ కేంద్రకాలను
4. వాతావరణంలోని గుప్తోష్ణాన్ని

**6. క్రింది వాటిని జతపరుచుము**

1. క్యుములస్ మేఘాలు — ఎ. కాలీఫ్లవర్ ఆకారం
2. సిర్రస్ — బి. ఈకల మాదిరి
3. క్యుములోనింబస్ — సి. వడగళ్ళు
4. నింబో స్ట్రేటస్ — డి. అధిక వర్షపాతం

1. 1-ఎ,2-బి,3-సి,4-డి
2. 1-డి,2-సి,3-బి,4-ఎ
3. 1-సి,2-డి,3-బి,4-ఎ
4. 1-బి,2-డి,3-ఎ,4-సి

**7. క్రింది వాటిని పరిశీలింపుము**

ప్రతిపాదన (ఎ) – కృత్రిమ వర్షాలకు ఉపయోగించే రసాయనిక పదార్థం సిల్వర్ అయోడైడ్

కారణం (ఆర్) – దీనినే క్లౌడ్ సీడింగ్ అని అంటారు.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఏ)కు (ఆర్) సరైన వివరణ కాదు.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఏ)కు (ఆర్) సరైన వివరణ
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు (ఆర్) నిజమైనది.

**8. గాలి ఎప్పుడు సంతృప్తమైనదని పేర్కొంటారు?**

1. అది సముద్రాల మీద నిలిచినపుడు
2. దాని మందం అత్యధికంగా ఉన్నప్పుడు
3. దానిలో నీటి ఆవిరి శాతం గరిష్ట స్థాయిలో ఉన్నపుడు
4. దాని పీడనం గరిష్టంగా ఉన్నపుడు

**9. క్రింది వానిలో సరికాని జతను ఎంచుకోండి**

1. ఫిలిప్పైన్స్ – బోగీలు
2. ఆస్ట్రేలియా – విల్లీ విల్లీ
3. చైనా – టైఫూన్లు
4. మడగాస్కర్ – హరికేన్లు

**10. సమశీతోష్ణ చక్రవాతాలు ఏ ప్రాంతంలో చాలా తరచుగా ఏర్పడుతాయి?**

1. భూమధ్యరేఖకు ఉప ఆయనరేఖకు మధ్య
2. ఉష్ణమండల తూర్పు పవనాల మేఖలలో
3. ఉత్తరార్ధ గోళంలో పశ్చిమ పవనాల మేఖలలో
4. దక్షిణార్థగోళంలో పశ్చిమ పవనాల మేఖలలో

**11. నిమ్న మేఘాలు గురించి సరియైన అంశాలను ఎంచుకోండి?**

ఎ. స్ట్రాటో క్యుములస్ మేఘాలు తక్కువ ఎత్తులో ఉండి బూడిదరంగు కలిగి సమూహాలుగా ఏర్పడుతాయి.

బి. స్ట్రేటస్ తక్కువ ఎత్తున ఉన్న పొర మేఘాలు

సి. నింబో స్ట్రేటస్ మేఘాలు నిర్విరామంగా వర్షం



పడుతుంది.

డి. క్యుములో నింబస్ మేఘాలు ఎక్కువ ఎత్తు వరకు ఎదుగుతాయి.

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, సి, డి

**12. క్రింది వాటిలో మేఘాలు ఏర్పడటానికి కారణం ఏది?**

1. సముద్రాలనుండి నీరు భాష్పీభవనం చెందడం.
2. వాతావరణంలో నీటి ఆవిరి సాంద్రీకరణ
3. కిందికి పోయే వాయు ప్రవాహాలు
4. పైకి పోతున్న వాయు ప్రవాహాలు

**13. క్రింది వాటిని పరిశీలింపుము**

ప్రతిపాదన (ఎ) – గాలివానలతో కూడిన సమశీతోష్ణ మండలి చక్రవాతాలనే టోర్నడోలు అంటారు.

కారణం (ఆర్) – అట్లాంటిక్ మహా సముద్రంలో ఏర్పడే గరాటు ఆకారపు టోర్నడోలనే జలస్థంభాలు అంటారు.

1. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
2. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.
3. (ఎ) మరియు (ఆర్) రెండూ సరేనవే మరియు (ఏ) కి (ఆర్) సరియైన వివరణ
4. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఏ)కి (ఆర్) సరియైన వివరణ కాదు

**14. సంతృప్తస్థానం అంటే ఏమి?**

1. తేమతో గాలి సంతృప్తమయ్యే ఉష్ణోగ్రత
2. నీటి ఆవిరి మంచుగా మారటాన్ని
3. వర్షపాతం ప్రారంభమయ్యే ఉష్ణోగ్రత
4. భాష్పీభవనం ప్రారంభమయ్యే ఉష్ణోగ్రత.

**15. క్రింది వాటిని జతపరుచుము**

1. పర్వతీయ వర్షపాతం — ఎ. క్యుములో నింబస్ వలన
2. సంవహన వర్షపాతం — బి. అల్పపీడనం వలన
3. చక్రవాత వర్షపాతం — సి. ఋతుపవన ఆరంభ జల్లులు
4. వడగండ్ల వర్షం — డి. ఉష్ణగతిక ప్రక్రియ

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-సి, 2-బి, 3-డి, 4-ఎ
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-సి, 3-ఎ, 4-డి

**16. మేఘాలకి సంబంధించి సరైన అంశాలను ఎంచుకొనుము**

ఎ. ఉన్నత మేఘాలు సరాసరి ఎత్తు 6000 మీ.లో ఉంటాయి.

బి. మధ్యస్థ మేఘాలు 1950 నుండి 6000 మీ. మధ్య ఉంటాయి.

సి. నిమ్న మేఘాలు భూమి నుండి 1950 మీ. ఎత్తు వరకు ఏర్పడతాయి.

డి. ఊర్ధ్వ వ్యాప్తి గల మేఘాలు 480 నుండి 6000 మీ. ఎత్తువరకు వ్యాపించి ఉంటాయి.

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, సి, డి

**17. నిమ్నపేక్ష ఆర్ద్రతకి సరైన అంశాన్ని ఎంచుకోండి?**

1. ఒక కిలోగ్రాము గాలిలో ఉన్ననీటి ఆవిరి నిష్పత్తి
2. ఒక ఉష్ణోగ్రత వద్ద వాతావరణంలో ఉన్న ఆర్ద్రత శాతం
3. ఒక యూనిట్ వాయురాశికి గాలిలో వాస్తవంగా ఉన్న నీటి ఆవిరి నిష్పత్తి
4. నిర్ణీత ఉష్ణోగ్రత పీడనం వద్ద గాలి నిలుపుకోగల పరిమాణానికి వాస్తవంగా గాలిలో ఉన్న నీటి ఆవిరి పరిమాణ నిష్పత్తి.

**18. క్రింది వాటిని పరిశీలింపుము**

ప్రతిపాదన (ఎ) – ఆయనరేఖా మండల చక్రవాతాలు 50 నుండి 250 ల ఉత్తర దక్షిణ అక్షాంశాల మధ్య భూభాగాలు వేడెక్కడం వలన జరిగే విపరీత సంవహన ప్రక్రియ వలన ఏర్పడుతాయి.

కారణం (ఆర్) – ఈ చక్రవాతాలు ఏర్పడటానికి కారణం వేడి మరియు ఆర్ద్రత, వాతావరణం, సంకోచ గుప్తోష్ణము

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు, (ఆర్) నిజమైనది.

**19. ప్రతిచక్రవాతంకి సరైన ప్రవచనాన్ని పరిశీలింపుము**

1. వ్యాపార పవనాలకు వ్యతిరేక దిశలో ఉన్నత అక్షాంశాలనే
2. అన్ని వైపుల అల్పపీడన ప్రాంతాలు ఆవరించికొని ఉన్న ప్రాంతం
3. మధ్యలో అధిక పీడనం ఉండి చుట్టూ అల్పపీడన వాయు స్వరూపంతో ఏర్పడి ఉన్న పవన వ్యవస్థ
4. నీటి ఆవిరి ఘన రూపాలలో భూమిని చేరుకోవడం.

**20. క్రింది వానిలో వ్యాపార పవనాల లక్షణం కానిది ఏది?**

1. అవి గణనీయంగా నిలకడగా ఉంటాయి.
2. అవి భూమధ్యరేఖకు $40^0$ లలో ఏర్పడతాయి.
3. ఉత్తరార్ధగోళంలో అవి ఈశాన్య దిశలో ఉంటాయి.
4. ప్రాచీన కాలంలో అవి వ్యాపారానికి తోడ్పడ్డాయి.

**21. క్రింది వానిలో అత్యంత విధ్వంసకారకమైనవి ఏవి?**

1. తుఫాన్లు 2. టైఫూన్లు
3. హరికేన్లు 4. టోర్నడోలు

**22. క్రింది వానిని జతపరచండి**

1. కాల బైశాఖీలు — ఎ. కర్ణాటక
2. గుడ్డి జల్లులు — బి. పశ్చిమ బెంగాల్
3. చెర్రి బ్లోసమ్స్ — సి. తెలంగాణా
4. తొలకరి జల్లులు — డి. ఉత్తరప్రదేశ్

1. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-డి, 2-బి, 3-ఎ, 4-సి
4. 1-ఎ, 2-బి, 3-డి, 4-సి

**23. ద్రవీభవనంకి సరైన అంశాన్ని ఎంచుకోండి?**

1. నీటి ఆవిరి తన పూర్వ రూపం నుండి మారని ప్రక్రియ
2. ఘనీభవించని పదార్థం నుండి నీటి ఆవిరిని వేరు చేసే ప్రక్రియ
3. నీటి ఆవిరి, వాయు స్థితి నుండి ద్రవరూపానికి గాని ఘన రూపానికి గాని మారడం
4. ద్రవ లేదా ఘన రూపంలో నీరు భూమి మీదకు చేరడం

**24. తుంపర్లకి సరైన నిర్వచనాన్ని ఎంచుకోండి?**

1. ఎక్కువ తేమగల విపరీత సంవహన ప్రక్రియ
2. గాలిలో వేలాడుతూ ఉన్నటువంటి చిన్నచిన్న నీటి బిందువులు
3. వేసవికాలంలో కురుస్తున్నటువంటి చిరుజల్లులు
4. క్యుములోనింబస్ మేఘ నిర్మాణం నుండి వస్తున్న నీటి బిందువులు

**25. వాతావరణ ఆర్ద్రతను ఏ పరికరం ద్వారా కొలుస్తారు?**

1. ఎనిమో మీటర్ 2. బారో మీటర్
3. థర్మోమీటర్ 4. హైగ్రోమీటర్

**26. వాతావరణం ఆర్ద్రత పరిమాణం ఎంతవరకు ఉంటుంది?**

1. 0.2 గ్రామ్/సిసి నుండి 4 గ్రామ్/సిసి
2. 1 గ్రామ్/సిసి నుండి 6 గ్రామ్/సిసి
3. 35 గ్రామ్/సిసి నుండి 50 గ్రామ్/సిసి
4. 0.8 గ్రామ్/సిసి నుండి 3.8 గ్రామ్/సిసి

**27. సమశీతోష్ణమండల ప్రాంతాలలో శీతాకాలంలో చెట్ల ఆకులు, బండరాళ్ళపై మంచు పేలికల రూపంలో ఏర్పడే ద్రవీభవనమే**

1. తుషారం 2. పొగమంచు
3. హిమశాకరం 4. శ్వేత తుహినం

**28. క్రింది వాటిని జతపరుచుము**

1. ఆంధ్రప్రదేశ్ — ఎ. మ్యాంగో షవర్స్
2. ఉత్తరప్రదేశ్ — బి. నార్వేస్టర్స్
3. అసోం — సి. ఆంధీలు
4. కేరళ — డి. ఏరువాక జల్లులు

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-డి, 2-బి, 3-సి, 4-ఎ

**29. హిమము ఎప్పుడు ఏర్పడుతుంది?**

1. నీటి ఆవిరి $0^0$ ల కన్నా తక్కువ ఉష్ణోగ్రత వద్ద ద్రవీభవనం
2. నీటి ఆవిరి $3.8^0$ల కన్నా తక్కువ ఉష్ణోగ్రత వద్ద ద్రవీభవనం
3. నీటి ఆవిరి $5^0$ల కన్నా తక్కువ ఉష్ణోగ్రత వద్ద ద్రవీభవనం
4. పైవేవీ కాదు

**30. ప్రపంచ సగటు వర్షపాతం ఎంత?**

1. 975 మిల్లీ మీటర్లు 2. 1141 మిల్లీ మీటర్లు
3. 1375 మిల్లీ మీటర్లు 4. 1500 మిల్లీ మీటర్లు

**జవాబులు :**

1)1, 2)1, 3)3, 4)4, 5)2, 6)1, 7)2, 8)3, 9)4, 10)3, 11)3, 12)2, 13)4, 14)1, 15)3, 16)4, 17)2, 18)1, 19)3, 20)2, 21)4, 22)1, 23)3, 24)2, 25)4, 26)1, 27)4, 28)3, 29)2, 30)1.



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# భారతదేశ ఆర్థిక వ్యవస్థ

## APPSC గ్రూప్-1, 2 JL, DL

- స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా ఋణాత్మక వృద్ధిరేటు నమోదైన సంవత్సరం?

జ. 1980

- నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాంను ప్రారంభించిన సంవత్సరం?

జ. 1980

- నేషనల్ మెటర్నిటీ బెనిఫిట్ స్కీంను ఎప్పుడు ప్రారంభించారు?

జ. 1995 ఆగష్టు 15

- మహిళా సమృద్ధి యోజన పథకం ఎప్పుడు ప్రారంభించారు?

జ. 1993 అక్టోబరు 2

- ప్రధాని మన్మోహన్ సింగ్ భారత్ నిర్మాణ్ యోజనను ఎప్పుడు ప్రారంభించారు?

జ. 2005 డిసెంబరు 16 (న్యూఢిల్లీ)

- ఇందిరాగాంధీ జాతీయ వికలాంగుల పించన్ పథకంను ఎప్పుడు ప్రారంభించారు?

జ. 2009

- జాతీయ గ్రామీణ ఉపాధి మిషన్‌ను ఎప్పుడు ప్రారంభించారు?

జ. 2011 జూన్ 5

- రైతు బజార్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎప్పుడు ప్రారంభించింది?

జ. 1999 జులై 26

- వేరువేరు ప్రాంతాల్లో రైతు పండించిన పంటలను ఒకేచోటకు చేర్చుటను ఏమంటారు?

జ. అసెంబ్లింగ్

- సమానవేతన చట్టం ఏ సంవత్సరం అమల్లోకి వచ్చింది?

జ. 1963

- జె.ఆర్.వై. పథకం దేనికి సంబంధించినది?

జ. పేదరిక నివారణ

- ఆర్థిక అసమానతలు తగ్గించడానికి, సాంఘిక న్యాయం సాధించటానికి తోడ్పడేది ఏది?

జ. పురోగామి పన్ను

- ఇండియాలో విధించే ప్రత్యక్ష పన్నులు ఏ విధానాన్ని అనుసరిస్తాయి?

జ. పురోగామి విధానం

- ఇంగ్లాండు మొదటిసారిగా ఆధునిక ఆదాయపన్నును ఎప్పుడు ప్రవేశపెట్టింది?

జ. 1798

- ప్రత్యక్ష పన్నుల పరిశీలన కొరకు మహావీర్ త్యాగి సంఘంను ఎప్పుడు నియమించారు?

జ. 1959

- ఎక్సైజ్ సుంకాన్ని భారత్‌లో ప్రవేశపెట్టిన సంవత్సరం

జ. 1894

- ప్రపంచంలోనే అత్యంత పురాతన సుంకం ఏది?

జ. ఎగుమతి దిగుమతి సుంకం

- దేశంలో వ్యాట్‌ను అధికారికంగా అమలు చేసిన తొలిరాష్ట్రం ఏది?

జ. హర్యానా

- సేవాపన్నును మొదటిసారిగా విధించింది ఎప్పుడు?

జ. 1994-95

- భారతదేశంలో రైల్వేబడ్జెట్‌ను సాధారణ బడ్జెట్ నుండి ఎప్పుడు వేరు చేసారు?

జ. 1921

- కేంద్ర ఆర్థికమంత్రి చిదంబరం పార్లమెంటులో ఔట్-కమ్-బడ్జెట్‌ను ఎప్పుడు ప్రవేశపెట్టారు?

జ. 2005 ఆగష్టు 25

- డిమాండ్ ఫర్ గ్రాంట్స్‌ను ఏమని పిలుస్తారు?

జ. ఆర్థిక బిల్లు

- పన్నుల వసూళ్ళ విధానంలో సిఫార్సులు చేయుటకు జాన్ మత్తయ్య కమిటీని ఎప్పుడు నియమించారు?

జ. 1957

- ఏ కమిటీ పన్నుల సిఫార్సుల మేరకు ఆదాయపన్నును 3 స్లాబులుగా విభజించారు?

జ. రాజా చెల్లయ్య కమిటి

- ఏ రాష్ట్రంలో వాహనాలపై జీవితకాల పన్నును వసూలు చేయడం జరుగుతుంది?

జ. ఆంధ్రప్రదేశ్

- ఫ్రాన్స్ టర్నోవర్ పన్నుకు బదులుగా వ్యాట్‌ను ప్రవేశపెట్టింది ఎప్పుడు?

జ. 1954

- ఏ కమిటీ సిఫార్సుల మేరకు 1987లో వ్యయపన్నును ప్రవేశపెట్టారు?

జ. టి.టి. క్రిష్ణమాచారి.

- ప్రభుత్వ జోక్యం లేకుండా ఆర్థిక వ్యవస్థలో ఏర్పడే ద్రవ్యోల్బణం?

జ. బహిరంగ ద్రవ్యోల్బణం

- ఆమ్ ఆద్మీ భీమా యోజనను ఎప్పుడు ప్రారంభించారు?

జ. 2007 అక్టోబరు 2

- జన్ శ్రీ భీమా యోజన పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

జ. ఆగష్టు 2000

- 2010-11 ఆర్థిక సర్వే ప్రకారం పొదుపు రేటు ఎంత?

జ. 33.7%

- భారత ఆర్థికసర్వే 2010-11 ప్రకారం గడిచిన 5 సంవత్సరాలలో సామాజిక కార్యక్రమాలపై పెరిగిన వ్యయం శాతం ఎంత?

జ. 5%

- 12వ పంచవర్ష ప్రణాళికలో మౌళిక సదుపాయాల రంగానికి ఏ మేరకు పెట్టుబడుల అవసరం ఉంటాయని 2010-11 ఆర్థిక సర్వే అంచనా వేసింది?

జ. 41 లక్షల కోట్ల రూపాయలు.

- యుఎన్ఓ రూపొందించిన బాలల హక్కుల నిబంధనలను భారతదేశం ఎప్పటినుండి అమలు చేస్తోంది?

జ. 1992 డిసెంబరు 11 నుండి

- సమాన వేతన చట్టం ఎప్పుడు రూపొందించబడింది?

జ. 1976

- మొదటి లేబర్ కమిషన్ ఎప్పుడు ఏర్పడింది?

జ. 1966 డిసెంబరు 24న

- ప్రపంచవ్యాప్తంగా బాల కార్మికుల బాగోగులను గురించి విశేషంగా కృషి చేస్తున్న సంస్థ ఏది?



## వ్యవసాయ వాణిజ్యీకరణ అంటే..

జ. అంతర్జాతీయ కార్మికుల సంస్థ

- జాతీయ విద్యావిధానం మొదటిసారిగా ఎప్పుడు రూపొందించబడింది?

జ. 1986

- జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం ఎప్పుడు ప్రారంభమైనది?

జ. 1976

- కాపీరైట్స్ చట్టం ఎప్పుడు అమలులోకి వచ్చింది?

జ. 1957

- నేషనల్ హౌసింగ్ బ్యాంక్ చట్టం ఎప్పుడు ఏర్పడింది?

జ. 1987

- 1990-91 నుండి 2004-05 మధ్య కాలంలో మెరుగైన వృద్ధి రేటు ఎంత?

జ. 5.6%

- ప్రణాళికలను రాష్ట్ర, జిల్లా, బ్లాక్, గ్రామ ప్రాంతాలలో రూపొందించాలని తెలిపినది ఎవరు?

జ. కె.ఎన్. రాజ్

- ప్రస్తుతం రాష్ట్రాలకు నిధుల కేటాయింపులో కేంద్రం అనుసరిస్తున్న నమూనా ఏది?

జ. గాడ్గిల్ ముఖర్జీ నమూనా

- క్రమమయిన ద్రవ్యమును జారీ చేసిన ఢిల్లీ సుల్తాను ఎవరు?

జ. ఇల్‌టుట్‌మిష్

- వనరుల కేటాయింపు మరియు ఉపయోగాలను ఉద్దేశించి ఆర్థిక ప్రణాళికను కలిగి ఉన్న ఆర్థిక వ్యవస్థ ఏది?

జ. సామ్యవాద ఆర్థిక వ్యవస్థ

- దీర్ఘకాలంలో పారిశ్రామికీకరణకు తోడ్పడే పరిశ్రమలు ఏవి?

జ. క్యాపిటల్ గూడ్స్ పరిశ్రమలు

- వ్యవసాయ ఆదాయంపై హక్కును సూచించేది?

జ. రాజ్ కమిటీ

- భారతదేశంలో హరితవిప్లవం దేనిలో బాగా అభివృద్ధి చెందినది?

జ. గోధుమ, వరి

- మార్కెట్ వస్తువుల లభ్యతను ముందే రైతులు పండించిన అనేక పంటలకు ప్రభుత్వం ప్రకటించే ధరలు?

జ. కనీస మద్దతు ధరలు

- నాఫెడ్ దేనికి సంబంధించినది?

జ. వ్యవసాయ మార్కెటింగ్

- ఆహారం ఎరువులు సబ్సిడీలు వీటిలో ఇమిడి ఉన్నాయి?

జ. రాబడి, ఋణం

- 1976లో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి అధారిటీ కమిటీని ఎవరి సూచనల మేరకు స్థాపించారు?

జ. పి.సి. నాయక్

- భారతదేశంలో సగటు జీవిత కాలం శిశుమరణాల రేటు స్త్రీ విద్యలో వెనుకబాటుగా ఉన్న రాష్ట్రాలు వరుసగా...?

జ. బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్

- బ్రిటీష్ పాలనలో భారతదేశంలో పరిశ్రమలు స్వతంత్ర్యంగా అభివృద్ధి చెందక పోవటానికి కారణం?

జ. ధనవంతులు భూమి మీద పెట్టుబడి పెట్టడం

- ఏ దేశంలో సాపేక్షంగా ఎక్కువ పారిశ్రామికీకరణ జరిగినది?

జ. థాయ్‌లాండ్

- ప్లాన్ హరిజన్ అంటే ఏంటి

జ. ప్రణాళిక కాల బంధం

- మన ప్రణాళికల్లో ఏ వస్తువుకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు?

జ. ఉత్పాదక వస్తువులు

- సంతులిత ప్రాంతీయాభివృద్ధి లక్ష్యం కానిది ఏది?

జ. వలసలు పెరగడం.

- మార్కెట్ ఆర్థిక వ్యవస్థను గట్టిగా సమర్థించిన ఆర్థికవేత్తలు ఎవరు?

జ. ఆడం స్మిత్, రికార్డో, జి.కె. గాల్బ్రియత్

- విదేశీ పెట్టుబడులపై సంపూర్ణ నియంత్రణ కలిగి ఉండటాన్ని ఏమంటారు?

జ. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు

- ఇండియాలో అత్యధికంగా ఆహారధాన్యాలను ఉత్పత్తి చేసే రాష్ట్రం ఏది?

జ. ఉత్తరప్రదేశ్

- సహకార వ్యవసాయాన్ని సిఫార్సు చేసిన కాంగ్రెస్ వ్యవసాయ సంస్కరణల కమిటీకి (1949)లో నాయకత్వం వహించిన వారు ఎవరు?

జ. జె.సి. కుమారప్ప

- వ్యవసాయ వాణిజ్యీకరణ అంటే పంట ఉత్పత్తి అమ్మకానికే గాని .......

జ. వినియోగానికి కాదు.

- డిస్ కంఫర్టు ఇండెక్స్ అంటే ఏమిటి?

జ. 1 సం.లో ద్రవ్యోల్బణం మరియు నిరుద్యోగిత కలిపి ఏర్పడిన స్థితి.

- చెడు ద్రవ్యం మంచి ద్రవ్యాన్ని తరిమివేయును అని చెప్పినది ఎవరు?

జ. గ్రేషమ్

- క్రీ.పూ. 600లోనే బాబిలోన్ దేశంలో బ్యాంకులు బ్యాంకు పత్రాలు ఉండేవని పేర్కొన్న ఫ్రెంచ్ రచయిత ఎవరు?

జ. రెవిల్ ఫొట్

- అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతిని ఎప్పటినుండి ఇస్తున్నారు?

జ. 1969 నుండి

Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering
College, Angallu



### రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. తెలుగు పత్రికలలో విద్యకు సంబంధించిన అనుబంధాలలో ప్రత్యేక స్థానం పొందిన 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీఎస్పీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగలఅధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ'ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 72888 90072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

## దివ్యాంగులకు అన్ని విధాల సహకారం

### జిల్లా కలెక్టర్ శివశంకర్



నరసరావుపేట మేజర్‌న్యూస్

దివ్యాంగులకు ప్రభుత్వం తరపున అన్ని విధాల సహకారం అందిస్తామని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ అన్నారు. విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పల్నాడు జిల్లా ఆధ్వర్యంలో అంధుల లిపి ప్రదాత బ్రెయిలీ లిపి సృష్టికర్త సర్ లూయిస్ బ్రెయిలీ 215వ జన్మదిన వేడుకలను జన్మదిన (జనవరి-4 ) మాసోత్సవంలో భాగంగా స్థానిక నరసరావుపేట మున్సిపల్ అతిథి గృహం పక్కన గల అందులో పాఠశాల ప్రాంగణంలో ఘనంగా సంఘ రాష్ట్ర అధ్యక్షులు గొర్రెపాటి రవీంద్రబాబు అధ్యక్షతన శనివారం నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దివ్యాంగులందరికీ సదా అందుబాటులో ఉంటానని సమస్యలు ఏవైనా నిరంతరం తన దృష్టికి తీసుకురావచ్చని తెలియజేశారు. 2024, ఫిబ్రవరి మూడో తారీఖున ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్థానిక నరసరావుపేట లోని కలెక్టర్ కార్యాలయంలో వికలాంగులు దివ్యాంగులు అందులకు సంబంధించి వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రూపొందించిన ప్రభుత్వ ఉత్తర్వుల కరదీపికను అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షులు బహూకరించారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు కే సుబ్బారావు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నరసింహారావు సంఘ కోశాధికారి బాబుల్ రెడ్డి సంఘ సలహాదారు శ్రీనివాసరావు మరియు అసిస్టెంట్ డైరెక్టర్ విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ పల్నాడు జిల్లా సువార్త, విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు వీరభద్రరావు, కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి జమలయ్య పాల్గొన్నారు. తొలిత అందుల లిపి ప్రదాత సర్ లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## నాటు సారా స్థావరాలపై పోలీసులు దాడులు



ఈపూరుమేజర్ న్యూస్

మండలంలోని ఇనుమెళ్ళ గ్రామ సమీప అడవిలో కుందేలు బోర్డు వద్ద అందిన సమాచారం మేర నాటు సారా కాస్తున్న స్థావరాలపై ఈపూరు ఎస్సై మహమ్మద్ ఫిరోజ్ సిబ్బందితో దాడి చేసి నాటు సారా కాస్తున్న నకరికల్లు మండలం, చేజర్ల గ్రామానికి చెందిన వ్యక్తులను పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. వారి వద్ద నుండి 200 లీటర్ల నాటు సారా, 1000 లీటర్ల బెల్లం పూటను స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసి వారిపై కేసు నమోదు చేసి రిమాండ్కు పంపినట్లు ఆయన తెలిపారు.

మండలంలో ఎక్కడైనా ఎవరైనా అక్రమ మద్యం, నాటు సారా తయారు చేస్తున్న, అమ్ముతున్న, బెల్టు షాపులు నిర్వహిస్తున్న అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై ఫిరోజ్ అన్నారు.

## శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో

# విజయవంతంగా శస్త్ర చికిత్సలు

నరసరావుపేట మేజర్ న్యూస్

నరసరావుపేటలోని శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అంతగా శాస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు. కార్డియాక్ అరెస్ట్ అయి గుండె స్పందన ఆగిపోయినటువంటి ఆరుగురు బాధితులకు సమర్థవంతమైన వైద్య సేవలు అందించారు . శనివారం ఈ మేరకు హాస్పటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ వివరాలు తెలియజేశారు. జనవరి నెలలో రాజుపాలెం గ్రామానికి చెందిన నరసింహారావు, రొంపిచర్ల గ్రామానికి చెందిన కోట శ్రీను ,దర్శి గ్రామానికి చెందిన జి కృష్ణ, అడవి పాలెం గ్రామానికి చెందిన అవినాష్, రాయవరం గ్రామానికి చెందిన నరసింహ నాయక్, మరియు రెంటచింతల గ్రామానికి చెందిన షేక్ రంజాన్ బి అనే పేషెంట్లు సడన్‌గా కార్డియాక్ అరెస్ట్ జరగడం వలన గుండె స్పందన ఆగిపోయిన వారిని ముందుగా గంటల తరబడి సిపిఆర్ చేసి, వెంటిలేటర్ ద్వారా కృత్రిమ శ్వాస అందించి తదుపరి ఎంజియో గ్రామ్ చేయడం ద్వారా వీరికి గుండెకి రక్తము సరఫరా అయ్యే రక్తనాళాలలో పూడికలు ఉన్నట్లు గుర్తించారు. వీరికి ఆధునిక వసతులు ఉన్నటువంటి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఏకైక %ాష్ట్రఅశ్రీఅజూం% ఫిలిప్స్ ఎఫ్ డి 10 క్యాథ్ లాబ్ లో ఎమర్జెన్సీ ఏంజియోప్లాస్టీ , లెఫ్ట్ మెయిన్ యాంజియో ప్లాస్టి వంటి క్లిష్టతర పద్ధతుల్లో స్టెంట్ అమరిక నిర్వహించి వారికి పునర్జన్మ ప్రసాదించడం జరిగింది. కార్డియాక్ అరెస్టు సంభవించిన వారిలో నలుగురు 30 సంవత్సరాలు లోపు యుక్తవయస్కులు కావడం



గమనార్హం. ఈ సందర్భంగా ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్ గారు మాట్లాడుతూ ఆధునిక జీవన విధానం, తీవ్రమైన మానసిక ఒత్తిడి, చెడు క్రొవ్వు తో కూడిన ఆహారం, శారీరక శ్రమ లేకపోవటం, ధూమపానం వంటి వాటి వలన గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది అని తెలియజేశారు. ముఖ్యంగా కరోనా తరువాత మన శరీరంలో సంభవించిన రసాయనిక మార్పులు, గుండెకు రక్తం సరఫరా చేసే రక్తనాళాలలో ఎండోథెలియమ్ అనే లోపలి పొర లో సంభవించే కొన్ని మార్పుల వలన, డి డైమర్స్ అనే రక్తాన్ని గడ్డ కట్టించే పదార్థాలు శరీరంలో అనేక మార్పులు కలిగిస్తుందని తెలియజేశారు. చాలామంది గుండె జబ్బులను గ్యాస్ సమస్యలుగా భావించి ప్రాణం మీదకు తెచ్చుకుంటున్నారని, గుండెలో ఏదైనా సమస్య అనిపిస్తే దగ్గర్లో ఉన్న వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఆయాసం, దడ, కళ్ళు తిరగటం, దవడ నొప్పి, వాంతులు, నీరసం వంటివి కూడా గుండె పోటు సంకేతాలు కావచ్చని, ప్రత్యేకించి షుగర్ పేషెంట్లు, పొగ తాగేవారిలో ఈ లక్షణాలు తీవ్రమైన గుండె జబ్బు ను సూచిస్తాయని తెలియచేశారు.

జనవరి నెలలో కార్డియాక్ అరెస్టు అయ్యి హాస్పిటల్‌కి వచ్చిన 10 మంది లో 7 మందిని కాపాడటం జరిగిందని, వారికి గుండెకు సంబంధించిన వైద్యం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.

ఈ సమావేశంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్, డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి, డాక్టర్ ఎస్ వేణుగోపాలరావు, ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ పి. మహేశ్వర రావు , ప్రముఖ కిడ్నీ మరియు యూరో డాక్టర్ ఏ మణికంఠ సురేష్ ,డాక్టర్ ముస్తాక్ రసూల్, మరియు కేథలాబ్ టెక్నీషియన్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం అమలుపై సమీక్షా

నరసరావుపేట మేజర్ న్యూస్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుపై నరసరావుపేట మున్సిపాలిటీ అతిథి గృహంలో శనివారం సమీక్ష సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ శివశంకర్ సమీక్ష చేశారు. ఈ ఆర్థికసంవత్సరంలో కేటాయించిన పని దినాల సాధనలో పూర్తి లక్ష్యము సాదించాలని, గ్రామీణ ప్రాంతములలో నిరుపేద వేతనదారులకు పని కల్పించుటలో యస్.సి మరియు యస్.టి కుటుంబాలకు పనిదినాలు కల్పించుట, సకాలములో వేతన దారులకు చెల్లింపులు, రాబోవు ఫిబ్రవరి 2024 మరియు మార్చి 2024 నెలలో ఎక్కువ కుటుంబాలకు 100 రోజుల పని కల్పించా



లన్నారు. ఫిబ్రవరి 2024 నెలలో ప్రస్తుతము 81 పనిదినములు పూర్తి చేసుకున్న ప్రతి కుటుంబానికి 100 రోజులు పని దినాలు పూర్తిచేయాలని, ప్రతి మండలములో ప్రస్తుతము మంజూరు అయిన అమృత్ సరోవర్, మిని అమృత్ సరోవర్ మరియు ఫారం ఫౌండ్ పనులను ప్రారంభించాలని తెలియ జేసారు. ప్రతి కుటుంబానికి సగటు పనిదినాలను పెంచాలని, పని అడిగిన ప్రతి వేతనదా రునికి పని కల్పించాలి అని అన్నారు.

ఈ సమావేశమునకు జి.జోసఫ్ కుమార్, పథక సంచాలకులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, పల్నాడు వారు, గురజాల క్లస్టర్, వరసరావుపేట క్లస్టర్, సత్తెనపల్లి క్లస్టర్ మరియు వినుకొండ క్లస్టర్ సహాయ పథక సంచాలకులు వారు, జిల్లాలోని అందరు అదనపు ప్రోగ్రాం అధికారులు, అందరు. ఇంజనీరింగ్ కన్సల్టెంట్‌లు, అందరు సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

## ఇదేనా స్వచ్ఛభారత్?

### కానరాని కమ్యూనిటీ మరుగుదొడ్లు - చొరవ చూపని అధికారులు

రెంటచింతల మేజర్ న్యూస్

మండల కేంద్రమైన రెంటచింతలలో కమ్యూనిటీ మరుగుదొడ్ల నిర్మాణం కలగానే మారుతోంది.ఈ విషయమై స్థానిక సామాజిక సేవా సంఘ నాయకులు పలుమార్లు అధికారులకు వినతులు సమర్పించినా నేటికీ కార్యరూపం దాల్చలేదు. పరిసర గ్రామాల నుంచి రెంటచింతలకు వివిధ పనుల నిమిత్తం వచ్చేవారికి, ముఖ్యంగా మహిళలకు ప్రస్తుత పరిస్థితులు ఇబ్బందికరంగా ఉన్నాయి.కమ్యూనిటీ టాయిలెట్స్ విషయంపై సామాజిక సేవ నిర్వాహకులతో పాటు వివిధ పార్టీల నాయకులు పలు సమావేశాల్లో అధికారులతో చర్చించినా పాలకులు వాటి నిర్మాణాలపై మాత్రం దృష్టి సారించడం లేదు. ఫలితంగా ప్రజలు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి. కార్యరూపం దాల్చని వైనం.. స్వచ్ఛ భారత్ మిషన్ కింద కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యక్తిగత మరుగుదొడ్ల



నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాయి. ఇంటింటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించాలనే ఉద్దేశంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.12 వేల ఆర్థిక సాయం సైతం అంద జేస్తోంది. అదే సమయంలో కమ్యూనిటీ టాయిలెట్స్ అవసరం ఉన్న చోట ఆయా పంచాయతీల భాగస్వా మ్యంతో ప్రజల అవసరాలకనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించింది. అయితే ఏళ్లకు ఏళ్లుగా కాలం గడుస్తున్నా మండలం కేంద్రం రెంటచింతలలో ప్రజల అవసరాలకనుగుణంగా కమ్యూనిటీ టాయిలెట్స్ ఆవశ్యకత ఉన్నా ఇప్పటివరకు ఏ ఒక్కచోట కార్య రూపం దాల్చకపోవడం గమనార్హం. మండలం లోని ప్రజలు వ్యాపార, వాణిజ్య, బ్యాంకింగ్‌తో పాటు అభివృద్ధి,సంక్షేమ పథకాల లబ్దికోసం ప్రభుత్వ కార్యాలయాలకు,ఇతర అవసరాల కోసం ఇక్కడకు రావాల్సి ఉంటుంది.ఇలాంటి ప్రాంతంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మరుగుదొడ్లు లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో వారు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. పురుషుల కంటే మహిళలు ఎక్కువగా అవస్థలకు గురవుతున్నారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా రెండు వేలకు మించి జనాభా గల ప్రాంతంలో రూ.2 లక్షల వ్యయంతో ఆయా పంచాయతీల్లో కమ్యూనిటీ మరుగుదొడ్లను ఈజీఎస్ ద్వారా నిర్మించాల్సి ఉంది. ఒకో కమ్యూనిటీ టాయిలెట్ నిర్మాణానికి రూ.3లక్షలు వ్యయం అవుతుండగా ఇందులో గ్రామ పంచాయతీలు రూ.90వేలు తమ వాటాగా చెల్లించాల్సి ఉంది. అయితే అధికారులు బాధ్యతారాహిత్యంతో కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణాలు చేపట్టకపోవడం బాధాకరం. బహిరంగ మలమూత్ర విసర్జనతో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నా నేటికీ అధికారులు స్పందించకపోవడంతో ఆయా గ్రామాల్లో అధ్వాన పారిశుద్ధ్య పరిస్థితులు నెలకొన్నాయి.తక్షణమే ఉన్నతాధికారులు దృష్టి సారించి కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణ పనులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.